RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 191 | శుక్రవారం, జులై 17, 2026, | పేజీలు - 06 | వెల : 3/-

# తెలంగాణ కేబినెట్ భేటీ..

## చర్చించే కీలక అంశాలు ఇవే..!



**హైదరాబాద్, జులై 16 :** తెలంగాణ కేబినెట్ సమావేశం జూలై 17 న జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని 6వ అంతస్తులో మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ అత్యవసరంగా భేటీ కాన ంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ సమా వేశంలో కరవు పరిస్థితులు, కాళే శ్వరం, మూసీ పునరుజ్జీవనం, సాగునీటి ప్రాజె క్టులు అలాగే కీలక బిల్లులపై చర్చిం చను ంది. ముఖ్యంగా కొన్ని ప్రాజెక్టుల రీ-ఎస్టిమేషన్స్ ప్రతి పాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవ కాశం ఉన్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంపై సమీక్షిం చను న్నారు. కరవును తట్టుకునేలా రైతులకు ప్రత్యా మ్నాయ పంటల సాగును ఎలా ప్రోత్సహి ంచాలనే అంశంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది. వీటితోపాటు గోదా వరి-బనకచర్ల ప్రాజెక్టు,కృష్ణా, గోదావరి నదీ జలాల బోర్డుల అంశాలు, తుమ్మిడి హట్టి ప్రాజెక్ట్ పై చర్చించనున్నారు.అలాగే రాష్ట్రంలో సరికొత్త 'మున్సిపల్ చట్టాన్ని' ప్రవేశ ెట్టేందుకు రేవంత్ సర్కార్ కసరత్తులు చేస్తోంది. ఈ నూతన మున్సిపల్ చట్టం ఉంది.

# బోనమెత్తిన భాగ్యనగరం..

## గోల్కొండ కోటలో తొలి బోనం..



**హైదరాబాద్, జులై 16 :** ఆషాఢ బోనాల మహోత్సవాలు గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. భాగ్యనగరం అంతా పోతు రాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. జీహెచ్‌ఎంసీ, పోలీసులు, ఇతర శాఖలు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాయి. వరుణుడి కరుణతో తొలి రోజు వేడుకలు మరింత ఉత్సాహంగా సాగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాలు బుధవారం (జూలై 16) ఘనంగా ప్రారంభం అయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో హైదరాబాద్ నగరం భక్తిరసంలో మునిగిపోయింది. తొలి రోజే వరుణుడు కూడా కరుణించడంతో భక్తులు మరింత ఆనందోత్సాహాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గోల్కొండ కోటలో ప్రారంభమైన బోనాల వేడుకలతో హైదరాబాద్ అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పోతురాజుల వీరనృత్యాలు, శివసత్తుల పూనకాలు, ఘటాల ఊరేగింపులు, డప్పుల మోతల మధ్య అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ వంటి గ్రామదేవతలకు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు

## : కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, జులై 16 :** భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు..ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందే..ఆటోడ్రైవర్ భరత్‌ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు..

■ మంత్రి ఉత్తమ్ ధ్వజం



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 16 :** కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు సీతారామసాగర్ ప్రాజెక్టను పూర్తి చేస్తాం..సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిసామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామ సాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు.నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కోనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు.

### తెలంగాణ ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా

# ఎదుగుతోంది

## : కేటీఆర్



**హైదరాబాద్, జులై 16 :** తెలంగాణలో ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా మార్చేందుకు కేసీఆర్ హయాంలో చేసిన తమ ప్రయత్నాలు ఫలించడం చూసి చాలా సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లోని గిగా కారిడార్‌లో అమరరాజా సంస్థ 'కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్' (జ్యూ)ను ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇది మహబూబ్‌నగర్‌లో ఆ సంస్థ పెట్టనున్న రూ.9,500 కోట్ల పెట్టుబడిలో కీలక మైలురాయని తెలిపారు.తాము సాధించగలిగిన అతిపెద్ద ఎనర్జీ స్టోరేజ్ (ఇంధన నిల్వ) పెట్టుబడుల్లో ఇది ఒకటని కేటీఆర్ వెల్లడించారు. వచ్చే ఏడాది ఆ కంపెనీ గిగాఫ్యాక్టరీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడానికి ముందే, ప్రొడక్ట్, ప్రాసెస్ క్వాలిఫికేషన్‌కు ఈ సదుపాయం వీలు కల్పిస్తుందని చెప్పుకొచ్చారు. తద్వారా బ్యాటరీ ఆర్ అండ్ డీ (పరిశోధన), కమర్షియల్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు మధ్య ఇది ఒక వారధిలా నిలుస్తుందని వివరించారు. ఇది అధునాతన ఎనర్జీ స్టోరేజ్ తయారీ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

### సీనియర్‌లు అంతా పార్టీని వీడుతున్నా మేనల్లుడినే

# మెచ్చుకుంటున్న మమతాబెనర్జీ



**పశ్చిమబెంగాల్ :** రాజకీయాల్లో భారీ రాజకీయ సంక్షోభం నెలకొన్నది. అధికార తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. పార్టీకి ఎన్నో ఏళ్లుగా అండగా నిలిచిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరుగా తిరుగుబాటు శిబిరంలో చేరుతున్నా.. తృణమూల్ చీఫ్ మమతా బెనర్జీ మాత్రం తన మేనల్లుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తంచేస్తున్నారు.తాజాగా టీఎంసీ సీనియర్ నేత, కమర్‌హాటి ఎమ్మెల్యే మదన్ మిత్రా తిరుగుబాటు వర్గంలో చేరడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. మూడు దశాబ్దాలకుపైగా మమతకు అత్యంత సన్నిహితుడిగా, పార్టీ ఆవిర్భావం నుంచే కీలక నేతగా ఉన్న మదన్ మిత్రా తీసుకున్న నిర్ణయం టీఎంసీకి గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఇటీవల ఆయన కుటుంబసభ్యులకు పాఠశాల నియామకాల కేసులో ఈడీ నోటీసులు జారీ కావడం, ఆ తర్వాత ఈ రాజకీయ పరిణామం చోటుచేసుకోవడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు కూడా మమత శిబిరాన్ని వీడి తిరుగుబాటు వర్గంలో చేరారు. పార్టీలో నిర్ణయాలన్నీ కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయని, సీనియర్ నాయకులకు ప్రాధాన్యం తగ్గిందని తిరుగుబాటు నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అభిషేక్ బెనర్జీ చుట్టూ ఏర్పడిన నాయకత్వ వ్యవస్థపై వారు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అయితే ఈ విమర్శలను మమతాబెనర్జీ పూర్తిగా తోసిపుచ్చారు.అభిషేక్ ఎలాంటి తప్పు చేయలేదని, భవిష్యత్తులో కూడా ఆయన పార్టీకి కీలక నాయకుడిగానే కొనసాగుతారని మమత స్పష్టంచేశారు. కొంతమంది పార్టీని వీడినా, టీఎంసీ బలహీనపడదని, నమ్మకమైన కార్యకర్తలు, ప్రజలే తమ అసలు బలమని ఆమె వ్యాఖ్యానించారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఎదుర్కొన్న పరాజయం తర్వాత పార్టీలో అసంతృప్తి మరింత పెరిగింది. ఎన్నికల ఫలితాలపై సమీక్ష, భవిష్యత్తు వ్యూహంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే ఇప్పుడు బహిరంగ తిరుగుబాటుకు దారితీసిందని అంటున్నారు.మరోవైపు తిరుగుబాటు వర్గం.. పార్టీ గుర్తు, సంస్థాగత హక్కులపై కూడా పోరాటం కొనసాగిస్తోంది. ఈ అంశం ఎన్నికల సంఘం వరకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని జరుగుతోంది.

# అమరావతిలో తొలిసారి జగన్నాథ రథయాత్ర..

## సంప్రదాయ క్రతువులతో ప్రారంభించిన సీఎం చంద్రబాబు..



**అమరావతి:** రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు.అమరావతిలో తొలిసారి జగన్నాథ రథ యాత్ర.. సంప్రదాయ క్రతువులతో ప్రారంభించిన సీఎం చంద్ర బాబు. .అమరావతి: రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు.అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృ తమని పేర్కొన్నారు. భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం.. ఒడిశాలోని పూరీలో జరిగే రథ యాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ఇక నుంచి ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి సీఎం పేర్కొన్నారు.

# అమెరికా కంటే చైనావైపే ప్రపంచం మొగ్గు

## విశ్వసనీయతలో ట్రంప్‌ను దాటేసిన జిన్‌పింగ్



**అమెరికా:** దశాబ్దాల నుంచి అగ్రరాజ్యంగా చలామణి అవుతున్న అమెరికా ప్రాభవం క్రమంగా తగ్గు తోందని తాజాగా ఓ సర్వే తెలిపింది. ప్రపంచ ప్రజల్లో అమెరికా పట్ల ఉన్న సగటు సానుకూల వైఖరి క్షీణి స్తోంది.. ఇదే సమయంలో చైనా పట్ల సానుకూల అభిప్రాయం పెరిగిందని పేర్కొంది. అలాగే, డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల పట్ల ప్రజల వైఖరి ఎలా ఉందనేది కూడా ఈ నివేదిక వెల్ల డించింది. ఐరోపా, ఆసియా-పసిఫిక్‌లోని కొన్ని ధనిక దేశాలు చైనా పట్ల ఇప్పటికీ ప్రతికూ లం గానే ఉన్నప్పటికీ అమెరికా పట్ల వారికున్న ఆదరణ కూడా మునుపటి కంటే తగ్గడం గమ నార్హం.ప్రపంచం అమెరికాను నమ్మడం లేదా? చైనావైపు మొగ్గుచూపుతుందా? డొనాల్డ్ ట్రంప్ విశ్వసనీయతను కోల్పోయారా? చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ఆదరణ పెరుగుతుందా? అంటే అవుననే అంటోంది ప్యూ రిసెర్చ్ సెంటర్ సర్వే. ఈ ఏడాది ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు, ఇతర భూభాగాల్లో ప్యూ రిసెర్చ్ నిర్వహించిన సర్వేలో అమెరికా కంటే చైనా పట్ల ఎక్కువ సానుకూల వైఖరి ఉందని తేలింది. అలాగే, ఆ దేశాధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల పట్ల ప్రజల్లో ఉన్న వ్యక్తమయ్యాయి.

# మా భూములు తీసుకుంటే.. మా ప్రాణాలు తీసుకున్నట్టే..

- సాగు భూములు తీసుకుంటే మేమెలా బతకాలి..
- అటావి అధికారుల తీరుపై రైతుల కన్నీటి ఆవేదన
- న్యాయం జరిగే వరకు నిరాహార దీక్ష చేస్తాం - బాధిత రైతులు

**పరిగి, జూలై 17 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సుమారు గత 40 సంవత్స రా లుగా ఆ భూములను నమ్ముకుని, రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసు కుంటు న్నాం. మాకున్న ఒకే ఒక్క జీవనాధారం ఆ వ్యవసాయ భూములే. ఇప్పుడు హఠాత్తుగా ఫారెస్ట్ అధికారులు వచ్చి మా భూములను స్వాధీనం చేసుకుని, చెట్లు నాటుతామంటే మేము ఎక్కడికి పోవాలి? మా పొట్ట ఎలా కొడతారు?" అంటూ వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన పోడు రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ?అధికారుల చర్యలతో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులు తమ గోడును వెళ్లగక్కారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడిన మాటలు వారి మాటల్లోనే..





**- ప్రాణాలు పోయినా సరే.. భూములు వదులుకోం - బాధిత రైతులు**

తరతరాలుగా, దాదాపు 40 ఏళ్లుగా ఈ భూమిని నమ్ముకునే బతుకుతున్నాం. మా కుటుంబాలకు తిండి పెడుతున్న జీవనాధారం ఇది. ఈ రోజు ఫారెస్ట్ అధికారులు వచ్చి బలవతంగా మా భూములను లాక్కోవాలని చూస్తున్నారు. ఇక్కడ చెట్లు నాటేందుకు చర్యలు చేపట్టడం మా గుండెల్లో విలేసినట్టు ఉంది. మా భూములు బలవంతంగా లాక్కుంటే, మా ప్రాణాలు తీసుకున్నట్టే! మాకు చావో బతుకో ఈ భూముల్లోనే. అధికారులు మా పొలాల్లోకి వస్తే ఊరుకునేది లేదు.

**- ఎమ్మెల్యే, జిల్లా అధికారులు స్పందించి న్యాయం చెయ్యాలి..**

మేము అక్రమంగా ఏ భూమినీ ఆక్రమించలేదు. సుమారు 40 ఏళ్లుగా కష్టపడి సాగు చేసుకుంటున్న భూములు ఇవి. స్థానిక ఎమ్మెల్యే, అలాగే జిల్లా ఉన్నతా ధికారులు వెంటనే స్పందించాలి. మా పరిస్థితిని మానవత్వంతో అర్థం చేసుకుని, మా భూములు మాకే దక్కేలా న్యాయం చేయాలని చేతులు జోడించి వేడుకుంటున్నామని రైతులు మొరపెట్టుకున్నారు.

**- మా భూములు దక్కేవరకు శాంతియుత నిరాహార దీక్ష చేస్తాం..**

తమకు జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి రైతులు సిద్ధమయ్యారు. అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకుని, భూములు తమకు అప్పగించేంత వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా జూలై 17, శుక్రవారం నుండి శాంతియుత నిరాహార దీక్ష చేపడుతున్నట్లు రైతులు ప్రకటించారు. న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆపబోమని, అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక ఓటరు జాబితా పారదర్శకంగా నిర్వాహించాలి..



- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, జూలై 17 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లతో జూమ్ సమావేశము నిర్వహించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆగష్టు 3 వ తేది వరకు ఎన్నికల కమిషన్ పోడిగించినందున ,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్లను ఆదేశించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడం, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం, మార్పులు, చేర్పులు, సవరణలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటి ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు.
ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డి ఆర్ ఓ స్వర్ణ లత , ఆర్ డి ఓ వాసుచంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఎన్నికల విభాగం సుపరిఐతెన్డెంట్ నేమత్ హాలి, మండల తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం బలోపేతమే నా ధ్యేయం

- పరిగి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు రాధికా శ్రీనివాస్

**పరిగి, జూలై 17 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సంఘంలోని ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తానని సారపు రాధికా శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం పరిగి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సారపు రాధికా శ్రీనివాస్, అనంతరం ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పరిగి పట్టణ ఆర్యవైశ్య సంఘం పెద్దలకు, మహిళా సోదరీమణులకు, సభ్యులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘంలోని ప్రతి మహిళా ఆర్థికంగా,



సామాజికంగా ఎదిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు సహాయం చేయడం, విద్య, వైద్య రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.
గ్రూపు రాజకీయాలకు తావులేకుండా, అందరినీ కలుపుకొని సంఘాన్ని విజయపథంలో నడిపిస్తానని, పెద్దల సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుతానని భరోసా ఇచ్చారు. సంఘ కార్యకలాపాల జోరు: మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని వెల్లడించారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పరిగి ఆర్యవైశ్య మహిళా సంఘం కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆమె తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ




- జేఏసీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలి
- జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్

**వికారాబాద్ జూలై 17 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** జేఏసీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ, బీసీ సంఘాల నాయకులకు పిలుపునిచ్చిన వికారాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్, కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 5న జరగబోయే జిల్లా ఆవిర్భావ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాన్ని జేఏసీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకు లు శ్రీనివాస్ ముదిరాజ్, రవీందర్ మహారాజ్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, లకు సమస్త రంగాలలో 90 శాతం వాటా దక్కించుకోవడం, రాజ్యాధికారమే లక్ష్యంగా గత ఏడాది (మార్చి 31, 2025న) హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ జేఏసీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. రాబోయే ఆగస్టు 05, 2026 నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జేఏసీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలి. వికారాబాద్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయవాదులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యావంతులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సదస్సుకు భారీ సంఖ్యలో తరలిరావాలని జేఏసీ జిల్లా నాయకత్వం పిలుపు నిచ్చారు. ?సమస్త రంగాల్లో బహుజనుల హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవ పోరాటం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు మల్లికార్జున్, శేఖర్, నర్సింహులు, వెంకటేష్, ఎలయ్య, అజయ్, శ్రీకాంత్ ఇతర ప్రజాస ంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దారుణం మహిళా స్వీపర్‌పై ఉపాధ్యాయుల దాడి..

- దాడిని ప్రోత్సహించిన ప్రిన్సిపాల్
- విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయిస్తుంటే వీడియో తీసినందుకే దాడి
- ఉపాధ్యాయులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన
- బాధిత మహిళ
- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి - బాధితురాలు

**పరిగి, జూలై 17 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయిస్తుంటే వీడియో చిత్రీకరించినందుకు కక్షపరితంగా దాడి.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువుల వికృత చేష్టలపై సర్వత్రా వెల్లువెత్తుతున్న విమర్శలు, ఈ దారుణమైన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో చోటుచేసుకుంది.సమాజంలో అత్యున్నత స్థానంలో ఉండి, విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాల్సిన ఉపాధ్యాయులు బరితెగించారు. తమ తప్పులను కప్పిపుచ్చు కోవడానికి ఒ మహిళాపై విచక్షణారహితంగా దాడికి పాల్పడి, ఉపాధ్యాయ వృత్తికే తీరని కళంకం తెచ్చారు. ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పాఠశాలలో విజయలక్ష్మి అనే మహిళ స్వీపర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. అయితే, పాఠశాలలోని కొందరు ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులతో చాకిరీ చేయిస్తున్నారు. పసిపిల్లలతో పనులు చేయించడాన్ని గమనించిన విజయలక్ష్మి, అందుకు సంబంధించిన దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించింది.




ఇది గమనించిన ఉపాధ్యాయులు ఒక్కసారిగా ఆమెపై విరుచుకుపడ్డారు. బలవంతంగా ఆమె చేతిలోని ఫోన్‌ను లాక్కొని, అందులోని వీడియో సాక్ష్యాలను డిలీట్ చేసి అంతటితో ఆగకుండా ఆమెను ఈడ్చుకుంటూ ప్రిన్సిపాల్ ఛాంబర్‌లోకి తీసుకెళ్ళి దాడి చేసినట్టు ఆమె ఆరోపించింది. సహోద్యోగుల దాడి నుంచి బాధితురాలిని కాపాడాల్సిన ప్రిన్సిపాల్, అందుకు భిన్నంగా అత్యంత అమానవీయంగా ప్రిన్సిపాల్ సమక్షంలోనే నలుగురు ఉపాధ్యాయులు విజయ లక్ష్మిని చుట్టుముట్టి, మహిళ అని కూడా చూడకుండా విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడినట్టు విజయలక్ష్మి ఆరోపించింది. దాడిని అడ్డుకోవాల్సిన ప్రిన్సిపాల్ స్వయంగా బాధితురాలిని దుర్భాషలా డుతూ, కొడుతున్న ఉపాధ్యాయులను మరింతగా రెచ్చగొట్టిందని బాధితురాలు పేర్కొంది.

**- బాధితురాలి ఆవేదన.. పోలీసులకు ఫిర్యాదు**

ఈ క్రూరమైన దాడి తర్వాత తీవ్ర మనస్తాపానికి, గాయాలకు గురైన విజయలక్ష్మి పోలీసులను ఆశ్రయించింది. ప్రిన్సిపాల్‌తో పాటు దాడికి పాల్పడిన నలుగురు ఉపాధ్యాయులపై ఆమె పరిగి



పోలీసులకు ఫిర్యాదు చేసింది. విద్యార్థులతో బానిసల్లా పనులు చేయిస్తు వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం తట్టుకోలేక వీడియో తీశాను. ఆ నిజాలు బయటపడతా యనే భయంతో నన్ను కుట్రపూరితంగా గదిలో బంధించి కొట్టడం జరిగింది. ప్రిన్సిపాల్ సీట్లో కూర్చున్న మహిళే తోటి మహిళపై దాడిని ప్రోత్సహించడం అత్యంత దారుణం. నాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి, నాకు న్యాయం చేయాలని పోలీసులను కోరిన బాధిత స్వీపర్ విజయలక్ష్మి,

**- ఉపాధ్యాయుల తీరుపై తీవ్ర విమర్శలు**

గురువులు" అని పిలుచుకునే కొందరు ఉపాధ్యాయులు ఇంతటి క్రూరత్వానికి ఒడిగట్టడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తప్పును ఎత్తిచూపినందుకు ఒక పేద మహిళా స్వీపర్‌పై అధికార అహంకారంతో దాడి చేయడం వారి అరా చకత్వానికి పరాకాష్ట అని స్థానికులు, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. పోలీసులు తక్షణమే స్పందించి నిందితులైన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్లాస్టిక్ సర్జరీపై మనందరిలో ఉన్న అపోహాలు, అసలు నిజాలు.. వివరంగా చెప్పిన సీనియర్ డాక్టర్


వైద్య రంగంలో ప్లాస్టిక్ సర్జరీ ఒక విప్లవాత్మక మార్పుగా నిలిచినా నేటికీ ఈ ప్రక్రియపై ఎన్నో అనుమానాలు, అపోహలు ఉన్నాయి. కేవలం కృత్రిమ అందాల కోసమే ఈ శస్త్రచికిత్సలు చేసుకుంటారనే భ్రమలో చాలా మంది ఉండిపోతున్నారు. కానీ వాస్తవానికి ప్లాస్టిక్ సర్జరీ అనేది దెబ్బతిన్న శరీర భాగాలకు కొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా బాధితుల్లో కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని, జీవన ఉత్సహాన్ని తిరిగి నింపుతుంది. అవగాహన లోపం వల్ల చాలా మంది ఈ ఆధునిక వైద్య ఫలాలను అందుకోలేకపోతున్నారు.నేటి ఆధునికాలంలో ప్లాస్టిక్ సర్జరీ అనే మాట తరచూ వినబడుతోంది. కానీ దీనిపై సమాజంలో ఎన్నో అపోహలు ప్రచారంలో ఉన్నాయి. చాలా మంది ప్లాస్టిక్ సర్జరీ అంటే కేవలం సినిమా తారలు, ధనవంతులు తమ అందాన్ని పెంచుకోవడానికి చేసే ఖరీదైన ప్రక్రియ అని మాత్రమే భావిస్తారు. కానీ వాస్తవానికి ఇది బాహ్య సౌందర్యానికి మాత్రమే పరిమితం కాదు.ప్రమాదాలు లేదా పుట్టుకతో వచ్చే లోపాల వల్ల దెబ్బతిన్న శరీర భాగాల పనితీరును పునరుద్ధరించే అద్భుతమైన వైద్య విధానం. ఈ చికిత్సల ఖర్చు, ఫలితాలు, ఇవి ఎవరికి ఉపయోగపడతాయి అనే అంశాలపై ప్రజల్లో సరైన అవగాహన లేదు. అందుకే ప్లాస్టిక్ సర్జరీకి సంబంధించిన అపోహలు, వాస్తవాలను డాక్టర్ దీపక్ కె ఎల్ గౌడ సీనియర్ కన్సల్టెంట్ నుంచి తెలుసుకుందాం..అపోహ 1: ఇది కేవలం అందాన్ని పెంచుకోవడానికే కాదు
సమాధానం : ప్లాస్టిక్ సర్జరీ అనగానే కేవలం అందాన్ని పెంచుకోవడానికే అని చాలా మంది భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే. నిజానికి ప్లాస్టిక్ సర్జరీలో కాస్మెటిక్, రీకన్‌స్ట్రక్టివ్ ప్రక్రియలు రెండూ ఉంటాయి. కాస్మెటిక్



సర్జరీ అనేది కేవలం బాహ్య రూపాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెడితే, రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ అనేది ప్రమాదాలు, కాలిన గాయాలు, పుట్టుకతో వచ్చే లోపాలు, క్యాన్సర్ సర్జరీలు లేదా ఇతర గాయాల వల్ల దెబ్బతిన్న శరీర భాగాల పనితీరును, రూపాన్ని పునర్ధరించడానిక సహాయపడుతుంది.అపోహ 2: ప్లాస్టిక్ సర్జరీ ఫలితాలు ఎప్పుడూ నకిలీగా కనిపిస్తాయిసమాధానం : ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటే ముఖం లేదా శరీరం కృత్రిమంగా కనిపిస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ విధానాలు పూర్తిగా సహజమైన రూపానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. నేటి ఆధునాతన సాంకేతికతలు, వ్యక్తిగత అవసరాలకు తగిన చికిత్స ప్రణాళికల వల్ల ఒక వ్యక్తి సహజమైన రూపాన్ని, ప్రత్యేకతను దెబ్బతీయకుండా వారి శారీరక సౌందర్యాన్ని మరింత మెరుగుపరచడమే ఈ సర్జరీల ప్రధాన లక్ష్యం.అపోహ 3: ప్లాస్టిక్ సర్జరీ కేవలం మహిళలకు మాత్రమేసమాధానం: వాస్తవానికి ఇది అపోహ మాత్రమే. వాస్తవానికి ఈ రోజుల్లో పురుషులు కూడా ప్లాస్టిక్ సర్జరీలను, శస్త్రచికిత్స లేని సౌందర్య చికిత్సలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. పురుషుల్లో ఛాతీ పరిమాణాన్ని తగ్గించే (గైనకోమాస్టియా), లైపోసక్షన్, కనురెప్పల సర్జరీ, ముక్కు ఆకారాన్ని మార్చే రైనోప్లాస్టీ, హెయిర్ రీస్టోరేషన్ జరుగుతున్నాయి.

# కర్కాటక సంక్రాంతి వేళ సూర్యుడు దక్షిణాయానంలోకి సంచారం: రాబోయే 6 నెలల పాటు మేషం సహా ఏ రాశులకు శుభ యోగాలు?

మత విశ్వాసాల ప్రకారం, జ్యోతిష్యశాస్త్రంలో కర్కాటక సంక్రాంతిని ప్రత్యేకంగా పరిగణిస్తారు. ఈ పవిత్రమైన రోజున సూర్యుడు మిథునం నుంచి కర్కాటక రాశిలో ప్రవేశించనున్నాడు. సూర్యుడు సంచారం చేసే ప్రత్యేక కాలాన్నే కర్కాటక సంక్రాంతి అని అంటారు. మకర సంక్రాంతితో ప్రారంభమైన ఉత్తరాయణ దశ, అంటే సూర్యుని ఉత్తరాయణ ప్రయాణం, ఇప్పుడు ముగిసి, సూర్యుడు తన దక్షిణయాణాన్ని అంటే దక్షిణాయాన ప్రయాణం ప్రారంభించాడు. వచ్చే ఆరు నెలల పాటు దక్షిణయానంలోనే ఉంటాడు. ఈ కాలాన్ని 'దేవతల రాత్రి'గా పరిగణిస్తారు. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించడం, దక్షిణయానంలోకి మారడం వల్ల కొన్ని రాశుల జీవితాల్లో గణనీయమైన మార్పులు



రానున్నాయి. ఈ సంద్భంగా సూర్యుడి స్థానం మార్పుతో ఏ రాశుల వారికి ఎక్కువ ప్రయోజనాలు కలగనున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.మేష రాశి వారికి సూర్యుడు ఉత్తరాయణం నుంచి దక్షిణయానానికి సంచారం చేయడం కారణంగా శుభ ఫలితాలొచ్చే అవకాశం ఉంది. ఈ కాలంలో సూర్య భగవానుడి అనుగ్రహంతో మీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మీ శక్తి, సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది. మీ పనులన్నీ పూర్తి ఉత్సాహంతో చేస్తారు.ఉద్యోగులకు కార్యాలయంలో ఉన్నతాధకారుల నుంచి మద్దతు లభిస్తుంది. వ్యాపారులకు ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. వ్యాపారులు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడానికి లేదా తమ వ్యాపారాన్ని అవకాశాలు పొందొచ్చు.

# సీఎం నియోజకవర్గంలోనే ఇంత దౌర్భాగ్యమా..?

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతారా..
- ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుల కొరత..
- వెంటనే అధ్యాపకుల నియమించాలని
- విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన



**దుద్యాల, జూలై 17 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గంలోనే అధ్యాపకుల కొరతతో రోడ్డు ఎక్కిన విద్యార్థులు, వికారాబాద్ జిల్లా దుద్యాల మండల కేంద్రంలోని హకింపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టా డుతున్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.అనిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హకింపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధ్యాపకులను వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

**- సమస్యల నిలయంగా కళాశాల..**

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నూతన జూనియర్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించింది. ఈ కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎంఎల్టీ, ఎంపీహెచ్, డబ్ల్యూ గ్రూప్‌లలో సుమారు 150 మంది విద్యార్థులు చేరారు. కానీ, పాఠాలు చెప్పడానికి అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థుల చదువు ముందుకు సాగడం లేదు. క్లాసులు జరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


**- సీఎం నియోజకవర్గంలోనే ఈ దౌర్భాగ్యమా..?**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గంలోనే విద్యార్థులు అధ్యాపకుల కొరతతో రోడ్డు ఎక్కాల్సి రావడం అత్యంత విచారకరం. ఒకవైపు కొడంగల్‌ను 'ఎడ్యుకేషన్ హబ్' చేస్తామని, ప్రతి ఒక్క విద్యాసంస్థలు ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాల విద్యార్థులు కూడా ఇక్కడికి వచ్చి చదువుకునేలా చేస్తామని సీఎం గొప్పలు చెబుతున్నారు. కానీ, స్థానికంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్లే లేకపోవడం చూస్తుంటే విద్యార్థులపై ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థమవుతోందన్నారు.

**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతారా..**

కల్లబొల్లి మాటలు చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల జీవితాల తో చెలగాటమాడటం తగదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే హకింపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వారం రోజుల్లోగా అధ్యాపకులను నియమించకపోతే, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మని, అవసరమైతే కళాశాలలను బంద్ చేస్తామని చాకలి అనిల్ హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి చంద్రయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, అరవింద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు డబ్బు రీఫండ్ మరింత సులభతరం



**హైదరాబాద్** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బు పోగొ ట్టుకున్న బాధితులకు ఉపశమనం కలిగించేలా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ తరహా సైబర్ మోసాలకు గురైన బాధితులు వారి సొమ్మును తిరిగి పొందేందుకు ఏర్పాటు చేసిన నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)ను మరింత సులభతరం చేసినట్లు వివరించింది. ఇకపై సైబర్ నేరాలకు గురైన బాధితులు వారి అభ్యర్థనలను మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)లోనే నమోదు చేసుకో వాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచాలకులు శిఖా గోయల్ వెల్లడించారు. దీని ద్వారా బాధితులకు వేగంగా రీఫండ్ చేయొచ్చని తెలిపారు. బాధితులకు వెంటనే చెల్లించేలా : ప్రస్తుతం చాలా మంది సైబర్ బాధితులు సకాలంలో ఎన్‌సీఆర్‌పీలో ఫిర్యాదు చేస్తున్నారు. దీని ద్వారా ఆ కాజేసిన సొమ్ము నేరగాళ్ల ఖాతాలో జమ కాకుండా ఇన్వెస్టిగేటివ్ అధికారులు దాదాపుగా అడ్డుకోగలుగుతున్నా రు. అయితే, గతంలో ఇలా జప్తు చేసిన డబ్బును తిరిగి బాధితులకు చెల్లించే ప్రక్రియ న్యాయస్థానం ద్వారా జరిగేది. దీనికి చాలా సమయం పట్టేది. ఇందుకు పరిష్కారంగా ఎన్‌సీఆర్‌పీని తీసుకొచ్చారు. ఇప్పుడు ఈ పోర్టల్‌ను మరింత సులభతరం చేసేలా మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులోనే పొందుపరచాలి : సైబర్ బాధితులు పోర్టల్‌లో ఫిర్యాదు చేసిన తర్వాత చేయాల్సిన ప్రక్రియ గురించి శిఖా గోయల్ వివరించారు. బాధితుల సొమ్ము నేరగాళ్ల ఖాతాల్లోకి చేరేకుండా, ఆ లావాదేవీని నిలిపివేసిన (ఫ్రీజ్) సందర్భంలో ఎంఆర్ఎంలో మాత్రమే వారి వివరాలు పొందుపరచాలని ఆమె సూచించారు. దీనిపై మరిన్ని సందేహాలు నివృత్తి చేసుకోవానుకుంటే పరిధి పోలీస్? స్టేషన్?నుగానీ లేదా కేసు దర్యాప్తు అధికారినిగానీ సంప్రదించాలన్నారు.?

# నూతన రోడ్డు నిర్మించి.. ప్రమాదాలను అరికట్టాండి..

- ప్రమాదకర మలుపులతో తరచూ ప్రమాదాలే
- ప్లై వుడ్ కంపెనీ మీదుగా షార్ట్‌కట్ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలి..
- లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలి..
- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు



**పరిగి, జూలై 17 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరిన సర్పంచ్ బోయిని రాములు, వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామం మంచన్ పల్లి బీటీ రోడ్డు నుండి ప్లైవుడ్ కంపెనీ మీదుగా రెండు కిలోమీటర్ల మేర బీజాపూర్ హైవే వరకు నూతన బీటీ రోడ్డును నిర్మించాలని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాదారం గ్రామ సర్పంచ్ బోయిని రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు కీలక డిమాండ్లను లేవనెత్తారు. మాదారం గ్రామం నుండి రంగాపూర్ మీదుగా పరిగి వెళ్లాలంటే ప్రస్తుతం ఉన్న రోడ్డుపై అత్యంత ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. దీనివల్ల నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎంతోమంది ప్రాణాలు ముప్పులో పడుతున్నారని సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు తెలిపారు. ఈ ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ మార్గమే సరైన పరిష్కారమని ఆయన పేర్కొన్నారు.

**- ప్లై వుడ్ కంపెనీ మీదుగా షార్ట్‌కట్ రోడ్డు**

మాదారం గ్రామం నుండి రంగాపూర్ మీదుగా పరిగి వెళ్లాలంటే రోడ్డుపై మలుపులు ఎక్కువ ఉండడంతో ప్రజలు తరచూ రోడ్డు ప్రమాదాల గురవుతున్నారు. పెట్టుకొని అధికారుల స్పందించి మాదారం గ్రామం వెనుక భాగం మంచన్ పల్లి, బీటి రోడ్డు నుండి బ్రహ్మంగారి ఆలయం పక్క నుండి ప్లైవుడ్ కంపెనీ వెనుకుల నుండి బీజాపూర్ హైవే రోడ్డు వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మిస్తే ప్రమాదాలు పూర్తిగా నివారించబడతాయి. ఈ నూతన మార్గం అందుబాటులోకి వస్తే.. పరిగి వెళ్లే వాహనదారులకు ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుందని పాలకులను సంబంధిత అధికారులను కోరిన ?సర్పంచ్ బోయిని రాములు,

**- లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలి..**

అదేవిధంగా ప్రయాణికులకు మరింత లబ్ధి చేకూర్చేలా మరో లింక్ రోడ్డు నిర్మాణాన్ని కూడా తప్పనిసరి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లైవుడ్ కంపెనీ నుండి కడ్లాపూర్ లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ నగర వాసులకు వికారాబాద్, శంకర్ పల్లి, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు, ప్రయాణికు లకు ఎంతో సులువైన షార్ట్‌కట్ మార్గం ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మిస్తే.. తద్వారా సమయం ఆదా అవ ుతుందని ఆయన వివరించారు. అధికారులు ప్రభుత్వం స్పందించి ఈ రహదారుల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి, పనులను ప్రారంభించాలని బోయిని రాములు విజ్ఞప్తి చేశారు.

# గ్యాంగ్ రేప్ కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు.




**జగిత్యాల:** సభ్యసమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై జరిగిన సామూహిక లైంగిక దాడి కేసులో జగిత్యాల జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ అమానవీయ ఘటనకు పాల్పడిన ఐదుగురు కామాంధులను దోషులుగా నిర్ధారిస్తూ.. వారికి జీవితఖైదు శిక్ష వేసింది. అలాగే ఒక్కొక్కరికీ రూ.20 వేల జరిమానాను కూడా వేసింది. అంతేకాకుండా బాధిత బాలికకు రూ.12 లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.పోలీసు రికార్డులు, కోర్టు వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 అక్టోబర్ నెలలో ఒక బాలికపై ఐదుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి మెట్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ సదాకర్ రంగంలోకి దిగి నిందితులైన 22 ఏళ్ల లోకిని రాజేశ్, 21 ఏళ్ల దారంగుల సాయికుమార్, 19 ఏళ్ల మొగిలిపాక అనిల్, 19 ఏళ్ల కుంచెపు శివ, 22 ఏళ్ల కుంచెపు వెంకటేశ్‌లపై పోక్సో చట్టంతో పాటు పలు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులందరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు



హైదరాబాద్, జులై 16 (: భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు.. (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందే.. ఆటోడ్రైవర్ భరత్‌ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? అని ప్రశ్నించారు. హిందువుల గురించి ఉర్దూలో ఆటోల్లో, గోడలపై రాసుకున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. వాళ్లకో న్యాయం?, భరత్‌కు ఇంకో న్యాయమా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# పోలీసుల నిర్లక్ష్యం.. విద్యార్థినులను వేధిస్తున్న టీచర్‌పై నో యాక్షన్.



**హైదరాబాద్:** కాంగ్రెస్ సర్కార్ పాలనలో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతుంది. ఆకతాయిలు మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడుతూ పోలీసుల భయం లేకుండా యధేచ్ఛగా తప్పించుకు తిరుగుతున్నారు. మరోవైపు పోలీసులు కూడా ఫిర్యాదులు నమోదైనా నిందితులపై నిఘా పెట్టడంలో, వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇటీవలే షాబాద్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపి న విషయం తెలిసిందే. పోక్సో నిందితుడు రాజ్‌కుమార్‌కు అరెస్ట్ చేయకుండా వదిలేసి షాబాద్ హత్యల ఘటనకు కారణమైన పోలీస ుల నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తు విమర్శలు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పోలీసుల నిర్లక్ష్యంతో పోక్సో కేసు నిందితుడు బాధిత బాలికను ఎత్తుకెళ్లాడు. ఈ ఘటనలు మరువక ముందే తాజాగా హైదరాబాద్ -- తిలక్‌నగర్‌లోని శ్రీ విద్యా పాఠశాలలో మాథ్స్ టీచర్ రవితేజ విద్యార్థినులను అసభ్యంగా వేధిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ విషయమై విద్యార్థినుల తల్లిదండ్రులు టీచర్‌పై ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నమోదైనా ఇప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ ఘటనపై పోలీసులను అడిగితే మాకు వేరే పనులు ఉండవా..

# నొప్పులు వచ్చినా వైద్యులు రాకపోవడంతో.. నిల్చున్న చోటే ప్రసవించిన గర్భిణీ.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని పాలకులు చెప్తున్న మాటలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా నీరుగారుతున్నాయో చెప్పడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. ఇక్కడి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్యుల బాధ్యతారాహిత్యం పరాకాష్టకు చేరింది. కాన్పు కోసం వచ్చిన ఒక గర్భిణిని చేర్చుకుని తక్షణ చికిత్స అందించడంలో అక్కడి డ్యూటీ డాక్టర్లు, నర్సులు ఘోరంగా విఫలం అయ్యారు. ఆమె పురిటి నొప్పులతో తీవ్రంగా బాధ పడుతున్నా పట్టించుకోలేదు. దీంతో నిల్చున్న చోటే సదరు గర్భిణీ ప్రసవించింది. పుడుతు ండగానే బిడ్డ కింద పడిపోవడంతో.. తీవ్ర గాయాలపాలైంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తీవ్రమైన ప్రసవ నొప్పులతో బాధ పడుతున్న గర్భిణిని డెలివరీ నిమిత్తం మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకొచ్చారు. ఆమె నొప్పులతో విలవిల్లాడుతున్నా. అత్యవసరంగా లేబర్ వార్డుకు తరలించాల్సిన వైద్యులు ఆ గర్భిణిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. సమయం గడుస్తున్న కొద్దీ నొప్పులు మరింత తీవ్రం కావడంతో.. ఆసుపత్రి ప్రాంగణంలోనే నిలబడి ఉన్న సదరు మహిళ అలా నిలబడే పండంటి బిడ్డకు జన్మను ఇచ్చింది. ఈ ప్రక్రియలో నవజాత శిశువు నిలబడి ఉన్న ఎత్తు నుంచి నేరుగా గట్టి నేలపై పడిపోయింది. దీనితో పసికందు తలకు, శరీరానికి తీవ్రమైన గాయాలు అయ్యాయి.

# వివాహేతర బంధంలో కొత్తరకం ట్విస్ట్ - వేరొక మహిళతో స్నేహం చేస్తోందని ప్రియురాలి హత్య



**హుజూరాబాద్:** భర్త మరణంతో ఒంటరైన మహిళ ఓ మనిషిని నమ్మింది. అతనే సర్వస్వమనుకుని సహజీవనం చేస్తోంది. ఇద్దరూ కలిసి అయినవారికి దూరం గా వేరొక ఊరిలో కాపురం పెట్టారు. అక్కడ ఆమెకు వేరొక మహిళతో పరిచయం ఏర్పడి ంది. పరిచయం కాస్త స్నేహంగా మారి తన కష్టసుఖాలు పంచుకునేంతా బలపడింది. అదే ఆ మహిళపాలిట శాపంగా మారింది. చివరకు స్నేహితురాలి ఇంట్లోని బావిలో శవంగా తేలింది. అసలేం జరిగిందంటే : హుజూరాబాద్ ఏసీపీ మాధవి కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని ఓ ఇంట్లోని బావిలో ఈ నెల 11న ఓ మృతదేహం బయటపడింది. మామిండ్లవాడకు చెందిన ముత్తోజు భాగ్య అనే మహిళ తన ఇంటి ఆవరణలోని బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. వారు వచ్చి బావిలోంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతురాలు స్థానికంగా నివాసముండే చింత సునీతగా గుర్తించారు. మృతురాలి మెడకు చీరతో ఉరివేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. ముఖం, పెదాలపై గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు.వేరొక మహిళతో స్నేహం చేస్తోందని : పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన 35 ఏళ్ల చింత సునీత, కుమార్ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు సంతానమున్నారు. ఐదేళ్ల కిందట కుమార్ మృతిచెందాడు. అప్పటి నుంచి సునీత మోతె కిరణ్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఇద్దరూ కలిసి హుజూరాబాద్‌లోని మామిండ్లవా డలో నివాసముంటున్నారు. సునీతకు తన ఇంటి పక్కనే ఉండే భాగ్య అనే మహిళతో పరిచయమై మంచి స్నేహితులుగా మారారు. తన కష్టసుఖాలన్నీ సునీత భాగ్యతో చెప్పుకునేది. భాగ్య, సునీతల మధ్య బలపడిన స్నేహం కిరణ్‌కు ఏమాత్రం నచ్చలేదు. తనతో మాట్లాడొద్దంటూ పలుమార్లు సునీతను హెచ్చరించాడు. ప్రియురాలిని హతమార్చి, బావిలో పడేసి : కొన్నాళ్లకు కిరణ్, సునీతల మధ్య సఖ్యత లోపించింది. దీంతో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కిరణ్‌ను కాదని సునీత భాగ్య ఇంట్లో తలదాచుకునేది. ఇది కిరణ్‌కు మరింత కోపం తెప్పించింది. ఈ నెల 10న కిరణ్, సునీత ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. భాగ్యతో స్నేహం చేయడం మానుకోవాలంటూ మరోసారి గొడవపడిన కిరణ్ సునీతను తీవ్రంగా కొట్టి గొంతునులిమి చంపాడు. కేసును భాగ్యపై నెట్టేందుకు ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని భాగ్య ఇంటి ఆవరణలోని బావిలో పడేశాడు."భాగ్య ఇంటికి వెళ్లొద్దని ప్రియుడు వారించినా సునీత వెళ్లడంతో పాటు, ఆమె కుమారుడికి రూ.10 వేల నగదును కూడా అప్పు ఇచ్చింది. ఆ విషయంలో ఇంట్లో గొడవలు జరిగాయి. సునీత ఎదురుతిరుగుతుంటే, తన మాట వినడం లేదనే ఉద్దేశంతో ఆమెను చంపాలని పథకం రచించాడు. ఈనెల 10 తేదీన వారిద్దరూ ఆల్కహాల్ తీసుకున్నారు. భోజనం తర్వాత ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరిగింది. సునీత నిద్రిస్తున్న క్రమంలో ఆమె గొంతుకు ఉరిపెట్టి చంపేశాడు. అనంతరం ప్రియురాలి మృతదేహాన్ని భాగ్య ఇంట్లోని బావిలో పడేశాడు"

## పూరీ జగన్నాథుని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలి



**అమరావతి, జులై 16 :** పూరీ జగన్నాథుని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పవిత్రమైన జగన్నాథ రథయాత్ర సందర్భంగా.. జగన్నాథస్వామి, బలభద్రస్వామి, సుభద్రాదేవిలకు భక్తిపూర్వకంగా నమస్కరి స్తున్నానని పేర్కొన్నారు. రథయాత్ర అనేది విశ్వాసం, భక్తి, దేవునికి, భక్తులకు మధ్య ఉన్న శాశ్వత అనుబంధానికి సంబంధించిన ఓ దివ్యమైన వేడుక అని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పోస్టు పెట్టారు. పవిత్ర రథాలు ముందుకు సాగుతుండగా, జగన్నాథస్వామి ఆశీస్సులు ప్రతి హృదయానికి శాంతిని, ప్రతి కుటుంబానికి బలాన్ని, ప్రతి జీవితానికి ఆశను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ స్వామి మనల్ని ధర్మమార్గంలో నడిపించి, మన ఇళ్లను సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో నింపాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. అలాగే వినమ్రత, భక్తితో సమాజానికి సేవ చేసే జ్ఞానాన్ని, ధైర్యాన్ని మనకు ప్రసాదించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ శుభదినాన, జగన్నాథస్వామి దివ్య అనుగ్రహం మన జీవితాల్లో వెలుగులు నింపి, శాంతి, ఐక్యత, బలంతో కూడిన భవిష్యత్తు వైపు మనల్ని నడిపించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## బీజేపీ నేతల పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర - కేంద్ర నిధుల సాధనే లక్ష్యంగా పర్యటన

**రాజమహేంద్రవరం:** బీజేపీ నేతల పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర ప్రారంభమైయ్యింది. ప్రాజెక్టు నిర్మాణ స్థితిగతులు, పర్యాటక విభాగం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకురావడమే ధ్యేయంగా రాష్ట్ర బీజేపీ నేతలు రాజమహేంద్రవరం నుంచి పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్ర చేపట్టారు. రాజమహేంద్రవరం నుంచి ప్రారం భమైన ఈ యాత్ర తొర్రేడు-సీతానగరం-పురుషోత్తపట్నం మీదుగా ప్రాజెక్టు వైపు సాగుతోంది. వెయ్యి మందితో కూడిన కమల దళం కార్లతో పోలవరం ప్రాజెక్టు వద్దకు ర్యాలీగా వెళ్తున్నారు. ఈ భారీ ర్యాలీని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జెండా ఊపి ప్రారంబించారు. యాత్రలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ సర్కారు పోలవరం ప్రాజెక్టును తీవ్ర నిర్లక్ష్యం చేస్తే సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన ప్రధాని మోదీ సత్వరం పూర్తి చేసేందుకు పూర్తి సహకారం




అందిస్తున్నారని అన్నారు. త్వరలో పోలవరం కుడి కాలువకు నీరు సైతం విడుదల చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. "పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి కేంద్రం నిధులు, ముంపు మండలాలను ఏపీలో కలుపుతూ ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టును నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు 80 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయి. పోలవరం కుడికాల్వ ద్వారా త్వరలో నీటి విడుదలకు ఏర్పాట్లు. ప్రాజెక్టు అభివృద్ధిని పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకే బీజేపీ నేతల పర్యటన. భవిష్యత్తులో పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు" - మాధవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం: పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్రం నిధులిస్తే గత సర్కారు వినియోగించకుండా, పక్కదారి పట్టించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వ రాకతో ప్రాజెక్టు వేగంగా పూర్తవుతుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ "పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది ప్రధాని మోదీనే. పూర్తి కేంద్ర నిధులతో నిర్మించేలా ప్రధాని చర్యలు తీసుకున్నారు. ప్రాజెక్టు కోసం ఇప్పటికే కేంద్రం రూ.20,750 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా ఎన్ని నిధులైనా కేంద్రం మంజూరు చేస్తుంది. పోలవరం ప్రాజెక్టును గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా ఖర్చు చేయకుండా నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. రాయలసీమ వాసుల ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా

## 'రాష్ట్రపతి ఉత్తర్వులు-2025' అమలుకు శ్రీకారం - ఇక స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, క్యాడర్ల వర్గీకరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రత్యక్ష నియామకాల నియంత్రణ, స్థానిక క్యాడర్ల వ్యవస్థీకరణ కోసం రూపొందించిన 'రాష్ట్రపతి ఉత్తర్వులు-2025' అమలుకు శ్రీకారం చుట్టింది. పలు శాఖల్లోని పోస్టులను జిల్లా, జోనల్, మల్టీ జోనల్ క్యాడర్లుగా వర్గీకరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1975 నాటి పాత ఉత్తర్వుల స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనల ఆధారంగా ఈ క్యాడర్ విభజన చేపట్టారు. కొత్త జోన్లు, స్థానికులకే పెద్దపీట : కొత్త రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఆరు జోన్లు, రెండు మల్టీ జోన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని శాఖల్లోనూ ఈ క్యాడంర్లను వ్యవస్థీకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలు ఇచ్చిన జాబితాలకు అనుగుణంగా సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రత్యక్ష నియామకాల్లో స్థానిక అభ్యర్థులకు ఏకంగా 95 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది. మిగతా 5 శాతం పోస్టులను మాత్రమే స్థానికేతర (ఓపెన్) కోటా కింద భర్తీ చేస్తారు. నియామకాలు, పదోన్నతులు, సీనియారిటీ, బదిలీలకు జిల్లా, జోన్, మల్టీ జోన్లను




వేర్వేరు స్వతంత్ర యూనిట్లుగా పరిగణిస్తారు. ఉదాహరణకు, గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయులను గ్రేడ్-2 జోనల్ క్యాడర్‌గా నిర్ణయించారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టును మాత్రం అన్ని శాఖల్లోనూ జిల్లా క్యాడర్ పోస్టుగా పేర్కొన్నారు. ఆ మినహాయింపులు, ఆంక్షలు : కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం ఈ స్థానిక క్యాడర్ వర్గీకరణ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఏపీ సచివాలయం, విభాగాధిపతుల (హెచ్‌ఓడీ) కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాలు, రాష్ట్రస్థాయి సంస్థలు, రాజధాని ప్రాంత పరిధిలోని పోలీసు కమిషనరేట్ పోస్టులకు ఇది వర్తించదు. ఈ క్యాడర్ల వారీగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు రాష్ట్రంలో ఆంక్షలు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలో కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల ఉన్నతీకరణ, ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, డిప్యుటేషన్లపై ప్రభుత్వం పూర్తి నిషేధం విధించింది. కొత్త జిల్లాలకు కేటాయింపులు ఇలా : క్యాడర్ విభజన పూర్తయిన తర్వాత సిబ్బందిని కొత్త, పాత జిల్లాల మధ్య కేటాయిస్తారు. కొత్తగా ప్రకటించిన మార్కాపురం, పోలవరం జిల్లాలు ఇంకా రాష్ట్రపతి ఉత్తర్వుల షెడ్యూల్‌లో చేరలేదు. అధికారికంగా చేర్చేవరకు ఆ జిల్లాలకు కూడా పోస్టులను తాత్కాలికంగా కేటాయిస్తారు. ఆయా శాఖలకు మంజూరైన మొత్తం పోస్టులను 'క్యాడర్ స్ట్రెంత్'గా పరిగణిస్తారు. ప్రస్తుత ఖాళీలను మినహాయించి, మిగతా వారిని వర్కింగ్ క్యాడర్‌గా గుర్తిస్తారు. డిప్యుటేషన్, సెలవు, శిక్షణ, సస్పెన్షన్‌లో ఉన్న వారిని కూడా పని చేస్తున్న ఉద్యోగులుగానే పరిగణిస్తారు. ఉద్యోగుల సీనియారిటీ జాబితాలను రూపొందించి, కొత్త జిల్లాలకు వారి నుంచి ఐచ్ఛికాలు తీసుకుంటారు. కమిటీల ఏర్పాటు : ఉద్యోగులను పాత, కొత్త జిల్లాల మధ్య పారదర్శకంగా కేటాయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. కొత్త జిల్లా కలెక్టర్ కో-ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆయా విభాగాల ఉమ్మడి జిల్లా అధికారి కన్వీనర్‌గా, కొత్త జిల్లా అధికారి కో-కన్వీనర్‌గా, కొత్త, పాత జిల్లాల రెవెన్యూ అధికారులు సభ్యులుగా ఉంటారు. ఆయా విభాగాధిపతులు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జోన్ పరిధిలోని ఉమ్మడి, కొత్త జిల్లాలకు చెందిన జిల్లా స్థాయి శాఖాధిపతులు సభ్యులుగా ఉంటారు. విభాగాధిపతి నామినేట్ చేసిన జోనల్ హెడ్ గానీ, సంబంధిత విభాగం అధికారి గానీ కన్వీనర్‌గా బాధ్యతలు చూస్తారు. రాష్ట్ర సచివాలయం పరిధిలో ప్రభుత్వ కార్యదర్శి ఛైర్మన్‌గా ఉంటారు. కార్యదర్శి నామినేట్ చేసిన అధికారి సభ్యుడిగా, విభాగాధిపతి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కీలక గడువులు : కొత్త, పాత జిల్లాల మధ్య ఉద్యోగుల విభజన ప్రక్రియను ఆగస్టు 5 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విభజన పూర్తయిన తర్వాత స్పౌజ్ (భార్యాభర్తల) కేటగిరికి సంబంధించి బదిలీల దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ ఆగస్టు 12 లోపు పరిష్కరించేలా ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది.

## లక్షలాది మంది ఉపాధి దెబ్బతీసేందుకే జగన్ కుట్రలు



**అమరావతి, జులై 16:** ఆక్వా రంగంపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ ఆక్వా రంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని కోరుకుంటున్నారని, తద్వారా ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలన్నదే ఆయన ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లు ఎప్పటికప్పుడు మారుతూ దేశీయ మార్కెట్‌పై చూపే గణనీయమైన ప్రభావాన్ని అర్థం చేసుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని యనమల ఎద్దేవా చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సమగ్ర ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీసి.. ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన ఘనత జగన్‌దేనని యనమల దుయ్యబట్టారు. నాడు అధికారంలో ఉన్న సమయంలో ఆక్వా రంగానికి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు, రాయితీలను తొలగించడం ద్వారా ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లు వృద్ధి చెందుతున్నప్పటికీ రాష్ట్రంలో ఆక్వా రంగం ఎందుకు భారీగా క్షీణించిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అడ్డంకిగా మా రకుండా, బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడిగా వ్యవహరించాలని యనమల హితవు పలికారు.

## పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన గవర్నర్ నజీర్

**హైదరాబాద్, జులై 16 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భుజం నొప్పితో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కుడి భుజానికి (రొటేటర్ కఫ్) శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. సర్జరీ అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో పవన్ విశాంత్రి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ (గురువారం) పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై గవర్నర్ ఆరా తీశారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో విధుల్లోకి రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. అలాగే, పవన్ స్వగృహంలోని



లైబ్రరీని గవర్నర్ నజీర్ సందర్శించారు. లైబ్రరీలోని పలు పుస్తకాలను పరిశీలించారు. రచయితలు, స్కాలర్స్, పబ్లిక్ పాలసీ నిపుణుల పుస్తకాలపై చర్చించారు. పవన్ అభ్యర్థనపై ఓ పుస్తకంపై గవర్నర్ ఆటోగ్రాఫ్ చేశారు. ఆప్యాయంగా వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

**అమరావతి, జులై 16:** నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తు న్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉడాన్ 2.0 పథకం అమలు తీరుతెన్నులపై వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రతిష్ఠాత్మక ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరినట్టు తెలిపారు. ప్రధాని తేదీ ఖరారైన వెంటనే నెల రోజుల్లో విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉత్తరాంధ్రుల ఎన్నో ఏళ్ల కల భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం. సుమారు రూ.4750 కోట్లతో 2203 ఎకరాలు ఎకరాల్లో దీనిని నిర్మించారు. బోయింగ్ విమానాలు ఎయిర్ బస్, బోయింగ్




విమానాలు సులభంగా ల్యాండయ్యేలా 3,800 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పున కేట్ ఐ - 1 రన్‌వే నిర్మించారు. ఐదు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 25,000ల టన్నుల సరకు రవాణా టెర్మినల్ నిర్మాణం చేపట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, భారీ మౌలిక వసతులతో గడువుకు ముందే నిర్మాణం పూర్తైంది. ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌లా పర్యాటకం సహా పలు రంగాల ప్రగతి సాధనకు గేమ్ ఛేంజర్‌గా మారనుంది. జీఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయంపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సముద్ర తీరానికి సమీపంలో ఉండటంతో ఎగిరే చేప ఆకృతిలో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించింది. విమానాశ్రయ టెర్మినల్ సీలింగ్ సంప్రదాయ ముగ్గుల థీమ్‌తో అలరిస్తోంది. దీనికి అనుబంధంగా హోటళ్లు, కమర్షియల్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లతో జీఎంఆర్ ఏరో సిటీ అభివృద్ధి చేశారు. విశాఖ నుంచి విమానాశ్ర యానికి అనుసంధానంగా చేపట్టిన ఏడు రోడ్లలో ఐదు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.: తొలి దశలో ప్రయాణికుల సామర్థ్యం ఏడాదికి 60 లక్షల మంది విస్తరణ, రెండో దశలో 1.2 కోట్లకు మూడో దశలో పూర్తి స్థాయి అభివృద్ధితో 1.8 కోట్ల మందికి సేవలు చేరువ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు వ్యవసాయ, సముద్ర, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు ఊపందుకోనున్నాయిమరోవైపు ఇటీవలే భోగాపురం ఎయిర్‌పోర్ట్?కు కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. ఇమిగ్రేషన్, విదేశీయు ల చట్టం-2025 పరిధిలోకి ఈ విమాన శ్రయాన్ని చేర్చింది. ఈ మేరకు కేంద్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్ గుర్తింపు పొందింది.

## పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించబోం

**విజయనగరం, జులై 16 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత= తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనను కూడా తాము సీరియస్‌గా తీసుకున్నామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఈరోజు (గురువారం) విజయనగరంలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిసారి జగన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ హయాంలో ఒక్క మత్స్యకారుడిని పట్టించుకోలేదు.. విశాఖపట్నం మత్స్యకారుల విషయాన్ని జగన్



అండ్ కో రాజకీయం చేయడానికి ప్రయత్నించి విఫలమైందని అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క మత్స్యకారుడిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహించారు. బోటు గల్లంతైన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులకు సమాచారం అందజేసిందని తెలిపారు. వెంటనే 72 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. పోలీసుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు..జగన్ హయాంలో పోలీసులను వాడుకున్నారే తప్పా వారి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని అనిత ప్రశ్నించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లోని పరిహారంయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు చెల్లిస్తామని మాటిచ్చారు. జిందాల్ పరిశ్రమకు సంబంధించి రైతులకు కూడా పరిహార చెక్కులను వెంటనే చెల్లిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## ఏపీలో సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభం




**అమరావతి, జులై 16 :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# నీట్ పేపర్ లీక్- రూ.5లక్షలకు కెమిస్ట్రీ ప్రశ్నలు కొనుగోలు చేసిన కోచింగ్ సెంటర్ యజమాని

**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ కేసు దర్యా ప్తులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మరో కీలక విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన కోచింగ్ సెంటర్ యజమాని శివరాజ్ రఘునాథ్ మోటేగావ్‌కర్, పరీక్షకు ముందే కెమిస్ట్రీ ప్రశ్నలు సంపాదించేందుకు రూ.5 లక్షలు చెల్లించినట్లు ప్రత్యేక కోర్టుకు సీబీఐ తెలిపింది. ప్రశ్నాపత్రం లీక్ కుట్రలో మోటేగావ్?కర్ పాత్ర ఉందని, అతడిని బెయిల్? మంజూరు చేయవద్దని సీబీఐ కోరింది. రూ.5 లక్షలకు కెమిస్ట్రీ ప్రశ్నాపత్రందిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసినఅఫిడవిట్‌లో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రశ్నాపత్రాల రూపకల్పన కమిటీలో సభ్యుడిగా ఉన్న పీవీ కులకర్ణి నుంచి కెమిస్ట్రీ ప్రశ్నలు సేకరించినట్లు ఆరోపించింది. రూ.5 లక్షలు చెల్లించి మోటేగావ్‌కర్ తన సహ నిందితులతో కలిసి కుట్రపూరితంగా పరీక్షకు ముందే ప్రశ్నలు తెప్పించుకున్నట్లు కోర్టులో పేర్కొంది. ఈ వ్యవహారంలో మోటేగావ్‌కర్ కీలక పాత్ర పోషించాడని సీబీఐ పేర్కొంది. మోటేగావ్‌కర్ కుమారుడు కులకర్ణి నిర్వహిస్తున్న




కెమిస్ట్రీ కోచింగ్ తరగతులకు హాజరవుతున్నట్లు తెలిపింది. ఆ తరగతుల్లోనే లీకైన ప్రశ్నలు అందించినట్లు ఆరోపించింది. అందిన ప్రశ్నల ను మోటేగావ్‌కర్ స్వయంగా చేతితో నోట్స్ రూపంలో రాసుకున్నట్లు పేర్కొంది. మొబైల్‌లో 132 చేతిరాత ప్రశ్నలుదర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకున్న మోటేగావ్‌కర్ మొబైల్ ఫోన్‌లో 36 చిత్రాలు లభించినట్లు సీబీఐ వెల్లడించింది. వాటిలో ఐదు డూప్లికేట్ చిత్రాలు ఉండగా, మొత్తం 132 చేతిరాత కెమిస్ట్రీ ప్రశ్నలు ఉన్నట్లు తెలిపింది. వీటిలో 111 ప్రశ్నలు ఎన్‌టీఏ రూపొందించిన నీట్-యూజీ 2026 అసలు మాస్టర్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతో సరిపోలినట్లు సీబీఐ పేర్కొంది. ఈ డిజిటల్ ఆధారాలు కేసులో కీలక సాక్ష్యాలుగా నిలుస్తాయని పేర్కొంది.పరీక్షకు 10 రోజుల ముందే ఫొటోలుమే 3న జరగాల్సిన నీట్ పరీక్షకు చాలా ముందుగానే, ఏప్రిల్ 23, 2026న మోటేగావ్‌కర్‌కు కెమిస్ట్రీ ప్రశ్నలు, వాటి సమాధానాలు అందినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపింది. లీకైన ప్రశ్నలు సమకూర్చేందుకు చెల్లించినట్లు ఆరోపిస్తున్న రూ.5 లక్షల నగదును సహ నిందితుడు మనోజ్ భగవాన్‌రావ్ షిరురే ఇచ్చిన సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు తెలిపింది. అంతే కాకుండా మోటేగావ్‌కర్ విద్యార్థులకు తాను ఇచ్చిన ప్రశ్నలే అసలు నీట్ పరీక్షలో వస్తాయని చెబుతున్న వీడియో తమ వద్ద ఉన్నట్లు కోర్టుకు పేర్కొంది. ఈ వీడియో కూడా కేసులో ముఖ్యమైన సాక్ష్యంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది.13 మంది కస్టడీ పొడిగింపు ఇదిలా ఉండగా, ఈ కేసులో అరెస్టైన 13 మంది నిందితుల జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జులై 24 వరకు పొడిగించింది. కస్టడీ పొడిగించిన వారిలో శివరాజ్ రఘునాథ్ మోటేగావ్‌కర్, తేజస్ హర్షద్ కుమార్ షా, దినేశ్ బివాల్, వికాస్ బివాల్, మంగీలాల్ బివాల్, యశ్ యాదవ్, ప్రహ్లాద్ కులకర్ణి, డాక్టర్ మనోజ్ షిరురే, ధనంజయ్ లోఖండే, శుభమ్ ఖైర్నార్, మనీషా వాఘ్‌మారే, మనీషా మండారే, మనీషా సంజయ్ హవల్దార్ ఉన్నారు. వారిని జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. నిందితుల జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించాలని సీబీఐ కోర్టును కోరింది. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, ఈ వ్యవహారంలో మరికొంత మందిని అరెస్టు చేసే అవకాశం ఉందని కూడా కోర్టుకు వెల్లడించింది. మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షపై ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు వెల్లువెత్తడంతో మే 12న ఎన్‌టీఏ పరీక్షను రద్దు చేసింది. అనంతరం జూన్ 21న దేశవ్యాప్తంగా మళ్లీ రీ-ఎగ్జామినేషన్ నిర్వహించింది. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

# ప్రియాంక గాంధీ సహాయకుడిగా నమ్మించి.. రూ.3 కోట్లు కాజేసేందుకు వ్యక్తి యత్నం


**తిరువనంతపురం:** కాంగ్రెస్ కీలక నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా వ్యక్తిగత కార్యదర్శిగా నమ్మించేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. కేరళ ఎమ్మెల్యేలు, ఎంపీల నుంచి రూ.3 కోట్లు కాజేసేందుకు ప్రయత్నించాడు. వారి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తున్నారు. ప్రియాంక గాంధీ ఢిల్లీ కార్యాలయంలో ఆమె వ్యక్తిగత కార్యదర్శి డీఎస్ రాజ్‌కుమార్‌గా నమ్మించేందుకు ఒక వ్యక్తి ప్రయత్నిం చాడు. జూలై 6న కేరళలోని ఏలత్తూర్ ఎమ్మెల్యే కె. విద్యా బాలకృష్ణన్‌కు వాట్సాప్ కాల్ చేశాడు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలిపాడు. రూ.3 కోట్లు ఇస్తే ఆమెకు మంత్రి పదవి ఇప్పించేలా చూస్తానని ఆశ కల్పించాడు. కోజికోడ్‌కు చెందిన మరో ఎంపీ ఆమె పేరును సూచించినట్లు అతడు చెప్పాడు. కాగా, అనుమానం రావడంతో ఎమ్మెల్యే విద్యా బాలకృష్ణన్ ఆ ఎంపీతో పాటు ప్రియాంక గాంధీ కార్యాలయాన్ని సంప్రదించారు. తనకు కాల్ చేసిన వ్యక్తి రాజ్‌కుమార్‌గా నమ్మించి డబ్బు కాజేసేందుకు ప్రయత్నించినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో ఆ ఎమ్మెల్యే ఫిర్యాదుతో కోజికోడ్ సైబర్ పోలీసులు కేసు నమోదు చేశారు.మరోవైపు కేరళ ఎంపీలు షఫీ పరంబిల్, డీన్ కురియకోస్‌తో పాటు పలు



కాంగ్రెస్ నేతలను ఆ వ్యక్తి సంప్రదించినట్లు బయటపడింది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీ వాద్రా ఢిల్లీ కార్యాలయ కార్యదర్శి రాజ్‌కుమార్ దీనిపై స్పందించారు. కేరళ రాష్ట్ర పోలీస్ చీఫ్, వయనాడ్ ఎస్పీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తి తన గుర్తింపు, ప్రియాంక గాంధీ వాద్రా కార్యాలయం పేరు దుర్వినియోగం చేస్తున్నాడని, డబ్బు డిమాండ్ చేసి ప్రజాప్రతినిధులను మోసగించేందుకు ఆ వ్యక్తి ప్రయత్నించినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం వయనాడ్‌లో కూడా కేసు నమోదైంది..అయితే ఢిల్లీ నుంచి వాట్సాప్ కాల్ చేసిన ఆ వ్యక్తి ఉపయోగించిన ఫోన్ నంబర్ ఆధారంగా ఒక అనుమానితుడ్ని గుర్తించినట్లు కేరళ పోలీస్ అధికారి తెలిపారు.

# మయన్మార్ తీరంలో రెండు శరణార్థి పడవలు బోల్తా.. 500 మంది మృతి..!

**మయన్మార్:** ప్రాణాలకు రక్షణ, మెరుగైన జీవన పరిస్థితుల కోసం శరణార్థులు ప్రమాదకర స్థితిలో సముద్ర ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నా రు. ఇటీవల శరణార్థులతో వెళ్లిన రెండు పడవ లు మయన్మార్ తీరం లో బోల్తాపడి ఉండవచ్చని ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు తెలిపాయి. ఆ పడవల్లో మొత్తం 500 మంది ఉన్నారని, వారంతా మరణించి ఉండవచ్చని పేర్కొన్నాయి. ప్రాథమిక సమాచారం ఆధారంగా ఈ రెండు పడవలు జూన్ చివరలో మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి బయలుదేరాయని, వాటిలో ఎక్కువ మంది రోహింగ్యా జాతికి చెందిన ప్రయాణికులేనని అంతర్జాతీయ వలస సంస్థ, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల నుంచి వచ్చిన కొందరూ ఆ పడవల్లో ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనల్లో 500 మందికిపైగా మృతి చెందినట్టు భావిస్తున్నామని పేర్కొన్నాయి. అయితే ఈ ఘటనలు, మృతుల సంఖ్యపై ఇంకా అధికారికంగా ధ్రువీకరణ రాలేదని,



అయినా భారీగా ప్రాణనష్టం జరిగి ఉండవచ్చన్న అంశంపై యూఎన్‌హెచ్‌సీఆర్, ఐఓఎమ్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నాయని సంయుక్త ప్రకటనలో ఆ సంస్థలు పేర్కొన్నాయి. 2025లో అండమాన్ సముద్రం, బంగాళాఖాతంలో దాదాపు 900 మంది రోహింగ్యా శరణార్థులు అదృశ్యమయ్యారు లేదా ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. దాంతో ఈ సముద్ర మార్గం ప్రపంచంలోనే వలసదారులు, శరణార్థులకు అత్యంత ప్రమాదకర మార్గంగా మారిందని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

# దీక్ష విరమించేది లేదు- జులై 20న 'చలో సంసద్'కు రండి


**న్యూ ఢిల్లీ :** తన నిరవధిక నిరాహార దీక్షను విరమించా లంటూ రాజకీయ నాయకులు, మద్దతుదారులు చేస్తున్న విజ్ఞప్తులను ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ తిరస్కరించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకుండానే దీక్షను విరమిస్తే అది తప్పు సంకేతాన్ని పంపినట్లవు తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అందుకే తాను వెనక్కి తగ్గబోనని చెప్పారు. 'తప్పుడు సందేశం అవుతుంది'తన నిరాహార దీక్ష 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా విడు దల చేసిన వీడియో సందేశంలో వాంగ్‌చుక్ ఈ వ్యాఖ్యలు చేశారు. "నేను ఇప్పుడు ఆహారం తీసుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి సందేశం వెళ్తుంది? నిరసనకారులు కొంతకాలం కూర్చుని చివరికి వెళ్లిపోతారనే భావన బలపడు తుంది. అలా జరగకూడదు. అందుకే ప్రభుత్వం స్పందించే వరకు నా దీక్ష కొనసాగుతుంది" అని తెలిపారు. ఇటీవల తన దీక్ష విరమించాలని కోరుతూ వేల సంఖ్యలో సందేశాలు వచ్చాయని, పలువురు సీనియర్ రాజకీయ నాయకులు స్వయంగా వచ్చి ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేశారని వాంగ్‌చుక్ చెప్పారు. కొందరు తనతో బలవంతంగా ఆహారం తీసుకునేలా ఆదేశాలు




ఇవ్వాలని కోర్టును కూడా ఆశ్రయించినట్లు వెల్లడించారు. అయితే, ఈ విజ్ఞప్తులన్నింటినీ గౌరవించినప్పటికీ, తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న ఆందోళనలపై కూడా ఆయన స్పందించారు. ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో ప్రాణాపాయం కలిగించే పరిస్థితి ఏదీ లేదని వైద్యులు చెప్పారని వివరించారు."18 రోజుల నిరాహార దీక్ష తర్వాత కూడా నా వైద్య పరీక్షల ఫలితాలు సాధారణంగానే ఉన్నాయి. ఈసీజీ కూడా చేశారు. అది కూడా ఆందోళనకరంగా లేదు. నాకు కొంత నీరసం ఉంది. కండరాలు బలహీనపడుతున్నాయి. అయినప్పటికీ గుండె, ఇతర అంతర్గత అవయవాలు సక్రమంగానే పనిచేస్తున్నాయి. ఇంకా కొంతకాలం దీక్ష కొనసాగించే శక్తి నాకుంది."- సోనమ్ వాంగ్‌చుక్'చలో సంసద్'కు పిలుపుతన దీక్ష ప్రజలు ఉద్యమాన్ని బలోపేతం పిలుపునిచ్చారు. జూలై 20న నిర్వహించనున్న 'చలో సంసద్' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో పేర్కొన్న అనుభవపూర్వక విద్య స్ఫూర్తితో జూలై 20ను "అనుభవపూర్వక ప్రజాస్వామ్య దినం"గా పాటించాలని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు రాజకీయ శాస్త్రం, ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తాయో ప్రత్యక్షంగా చూసి నేర్చుకునే అవకాశంగా దీన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.మిస్డ్ కాల్ ద్వారా నమోదుఅలాగే 'చలో సంసద్'లో పాల్గొనదలిచిన వారు ప్రచార వెబ్‌సైట్ లేదా మిస్డ్ కాల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. "జూలై 20న వేలాదిగా రండి. ఈ సమస్యను ప్రజల తరఫున పార్లమెంట్ ముందుంచుదాం. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ తన బాధ్యతను నిర్వర్తించే అవకాశం ఉంటుంది" అని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. అయితే ఈ నివరధిక నిరహారదీక్ష 17వ రోజున సోనమ్ ఆరోగ్యం మరింత క్షీణించింది. రెండు రోజుల్లో చనిపోయే ప్రమాదం ఉందని, వెంటనే జోక్యం చేసుకుని ఆయనను రక్షించాలంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు, సోనమ్ వాంగ్?చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో కేంద్రం, దిల్లీ ప్రభుత్వం తమ వైఖరిని తెలియజేయాలని నోటీసులు జారీ చేసింది. కేసును గురువారం మరోసారి విచారించనున్నట్లు వెల్లడించింది. కాగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ 'కాక్రోచ్ జనతా పార్టీ' జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టింది. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై బాధ్యత వహిస్తూ మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఇదే అంశంపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యే రోజైన జూలై 20న 'చలో సంసద్' ర్యాలీ నిర్వహించాలని కూడా పిలుపునిచ్చింది.

# హార్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు'

**హార్మూజ్ :** అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమైన వేళ హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో భారత ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. హార్మూజ్ గుండా రాకపోకలు సాగించే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదని సముద్రయాన నియంత్రణ సంస్థ(డీజీఎంఏ) స్పష్టంచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నౌకల యజమానులు, నిర్వాహకులు, రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్స్ సంస్థలకు నిర్దేశించింది. గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న వేళ భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరించింది. పర్షియన్ గల్ఫ్, హార్మూజ్ జలసంధితో పాటు పరిసర ప్రాంత జలాల్లో నిఘాను పెంచాలనీ నావిగేషనల్ హెచ్చరికలు, భద్రతాసలహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఐఎస్‌పీఎస్ కోడ్‌ను కఠినంగా అమలు చేయా



లని సూచించింది. నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ నియామవళిని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్ చేసింది. గల్ఫ్ ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.ఆ నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను పట్టించుకోలేదాకాగా అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రవ ంవుతున్న నేపథ్యంలో ఘర్షణలతో కూడిన హార్మూజ్ జలసంధిలో అనేక వాణిజ్య నౌకలు దాడులకు గురవుతున్నాయి. తాజాగా యూ ఏఈ నౌకలపై ఇరాన్ చేసిన దాడు ల్లో ఇద్దరు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆ రెండు నౌకలు నేవిగేషన్? హెచ్చరికలను విస్మరించినట్లు సమాచారం. అలాగే, ఇటీవల ఒమన్ తీరంలో జీఎఫ్?ఎస్? గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్? దాడి చేసింది. ఆ దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. తాజాగా అతడు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన అనంతరం అతడిని కాపాడేందుకు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది.మరోవైపు, భారతీయులు మృతి చెందడం పట్ల భారత్? తీవ్రంగా స్పందించింది. దాడులను ఖండిస్తూ, ఇరాన్? ఉప దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. అలాగే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. అంత ర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హార్మూజ్‌లో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పేర్కొంది.వైద్య సహాయం అందక భారత నావికుడు మృతికొద్దిరోజుల క్రితం కూడా ఒమన్ తీరంలో వైద్యం అందక భారత నావికుడు మృతి చెందాడు. ఒమన్ తీరంలోని 'ఎంటీ సెలెస్టియల్' నౌకలో సెకండ్ ఆఫీసర్ నిశాంత్ అనారోగ్యానికి గురయ్యాడు. అయితే, ఇరాన్ దాడులు చేస్తుండటంతో సకాలంలో అతడికి వైద్య సాయం అందలేదు. ఈ నేపథ్యంలో నిశాంత్ మరణించినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. మృతదేహానికి సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే ఉన్నట్లు తెలిపింది. కాగా, మృతుడు చెందిన వ్యక్తిగా అధికారులు గుర్తించారు.

# అవినీతికి పాల్పడితే రెండో ఛాన్స్ ఉండదు

**తమిళనాడు:** ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ అవినీతిపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరిక చేశారు. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి ఎలాంటి రెండో అవకాశం ఉండదని గురువారం ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ అవినీతిపై జీరో టోలరెన్స్ విధానాన్ని మరోసారి ప్రకటించారు.ఇటీవల అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తన పార్టీ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా సంయుక్త కార్యదర్శి వీరసామిని విజయ్ పార్టీ నుంచి బహిష్కరించడం సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన వీడియో వైరల్ కావడంతో. రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించారు. అనంతరం పోలీసులు కూడా ఆయనను అరెస్ట్



చేశారు. అయితే వీరసామి మాత్రం ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని ఆరోపిస్తున్నాడు.ఈ వ్యవహారంపై ప్రస్తుతం పోలీస్ విచారణ జరుగుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తున్న విజయ్. అవినీతిపై రాజీపడబోమనే సంకేతాన్ని వరుస చర్యల ద్వారా ఇస్తున్నారు. ప్రజల సహకారంతోనే అవినీతిని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పదేపదే చెబుతున్నారు. ఈ క్రమంలో మొన్న కరూర్‌లో ఇటీవల నిర్వహించిన ప్రజాసభలో మాట్లాడుతూ.. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి తావుండబోదని తేల్చిచెప్పారు.

# అమెరికా వద్దు, చైనానే ముద్దు అంటున్న ప్రపంచ దేశాలు



**అమెరికా:** భూతల స్వర్గంగా పిలువడే అమెరికాను ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. స్వేచ్ఛా, స్వాతంత్రాలకు పెట్టింది పేరైనా అమెరికాను సందర్శించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. లేటెస్ట్ టెక్నాలజీ, స్వేచ్ఛాయుతమైన జీవనం వంటి పలు కీలక అంశాల్లో ముందుండే యూఎస్‌ని మెజార్టీ ప్రజలు ఇష్టపడుతుంటారు.కానీ, పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. అమెరికా కంటే చైనానేఎక్కువ మంది ఇష్టపడున్నారని ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలడం ఆశ్చర్యానికి గురి చేసింది. అంతేకాదు ప్రపంచంలో సూపర్ పోలీస్‌గా వెలుగొందుతూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కే ఎక్కువ ప్రజాధరణ లభించడం మరో విశేషం.వివరాల్లోకి వెళ్తే..ప్యూ రీసెర్చ్ సెంటర్ ఇటీవల కొత్తగా నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కంటే, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది అభిమానాన్ని () పొందినట్లు వెల్లడైంది. అమెరికా కేంద్రంగా పనిచేసే ఈ నిష్పక్షపాత సంస్థ వెల్లడించిన ఫలితాల ప్రకారం..36 దేశాల్లో సర్వే చేపట్టగా 25 దేశాల్లోని ప్రజలు అమెరికా కంటే చైనాను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అలాగే 22 దేశాలలో షి జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే ఎక్కువ ప్రజాదరణ ఉందని తేలింది.

# తెరపైకి మళ్లీ డీలిమిటేషన్ బిల్లులు! మారిన రాజకీయ సమీకరణాలు

**న్యూ ఢిల్లీ :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మళ్లీ రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో సంఖ్యా బలం చాలక ఆమోదానికి నోచుకోని రాజ్యాంగ సవరణ బిల్లులను జులై 20 నుంచి జరిగే వర్షాకాల సమావేశాల్లో గట్టెక్కించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ల బిల్లులను మళ్లీ తెరపైకి తెచ్చే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఏప్రిల్‌లో ఆమోదం పొందని బిల్లులు మరి ఇప్పుడు ఎలా ఆమోదం పొందుతాయి? మూడు నెలల్లో ఉభయ సభల్లో మారిన పార్టీ బలాబలాలు ఎన్డీయేకు ఏ మేరకు కలిసి వస్తాయి? ఇప్పుడు తెలుసుకుందాం.సంఖ్యా బలం సరిపోక ఆమోదం పొందలేకపోయిన బ్లిపార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 20నుంచి జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఒకే దేశం, ఒకే ఎన్నికల ప్రతిపాదన కింద నియోజకవర్గాల పునర్విభజనకు చట్ట సవరణ బిల్లును ఎన్డీయే సర్కార్ మళ్లీ తెరపైకి తెస్తుందని సమాచారం. మహిళా రిజర్వేషన్లతో ముడిపెట్టి లోక్‌సభ,



రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు అధికార కూటమి సంఖ్యా బలం సరిపోక ఆమోదం పొందలేకపోయింది. సాధారణ చట్టాల మాదిరిగా రాజ్యాంగ సవరణ బిల్లులను సాధారణ మెజారిటీతో ఆమోదించడం సాధ్యంకాదు. వీటికి ప్రత్యేక మెజారిటీ అవసరం. అందుకే ప్రతి ఎంపీ, ప్రతి ఖాళీ స్థానం, మారుతున్న ప్రతి రాజకీయ సమీకరణం చాలా కీలకం. రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులోని ఉభయ సభలలోనూ రెండు అడ్డంకులను అధిగమించాలి. బిల్లు ఆమోదానికి సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో సగానికిపైగా మద్దతు ఉండాలి. అలాగే ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యులలో కనీసం మూడింట రెండు వంతుల మంది మద్దతు ఇవ్వాలి. కచ్చితంగా ఇదే విషయంలో ఏప్రిల్ నెలలో బిల్లు ఆమోదింపచేయడంలో ఎన్డీయే సర్కార్ విఫలమైంది.బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లుఏప్రిల్‌లో నియోజకవర్గాల పునర్విభజన, లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల స్థానాల పెంపు తద్వారా మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తెచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అనుకూలంగా ఎక్కువ ఓట్లు వచ్చిన బిల్లు ఆమోదానికి మరో 54 ఓట్లు తక్కువయ్యాయి. మొత్తం 528 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనగా మూడింట రెండు వంతుల మార్కు 352గా ఉంది. ఫలితంగా ఆ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. దేశ రాజకీయాల్లో వచ్చిన అనూహ్య మార్పులతో మూడు నెలల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సమాయాత్తమవుతోందని సమాచారం. గత మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగకపోయినప్పటికీ పార్టీ ఫిరాయింపులు, చీలికలు, మారుతున్న కూటములు, పార్లమెంటులో ఖాళీలతో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఈ పరిణామాలు ఎన్డీయేను బలోపేతం చేయగా, ప్రతిపక్షాల బలాన్ని క్రమంగా తగ్గించాయి..

